ఘనంగా వైఎస్సార్ 76వ జయంతి వేడుకలు



ఇడుపులపాయలో ప్రజలతో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తమ సెల్‌ఫోన్‌లలో బంధిస్తున్న ప్రజలు



పులివెందుల వైఎస్సార్ సర్కిల్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి



పులివెందులలో అన్నదాన కార్యక్రమంలో వైఎస్ మనోహర్‌రెడ్డి



జమ్మలమడుగులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి



చింతకొమ్మదిన్నెలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్‌చేస్తున్న నాయకులు



మైలవరం : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న స్థానిక నాయకులు

పులివెందుల టౌన్ : పులివెందుల టౌన్ : మరపురాని మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలను పులివెందులలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్‌లో మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిన్నప్ప, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధరరెడ్డిలతో పాటు నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు. కడప రోడ్డులోని మెడికల్ కళాశాల ఆవరణలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. అలాగే మున్సిపల్ కార్యాలయం, శిల్పారామం ముఖద్వారం, మార్కెట్‌యార్డులో, బస్టాండు సర్కిల్‌లో, రింగు రోడ్డు సర్కిళ్లలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. వివిధ ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి రమణ, ఖాదర్ బాషా, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు. అలాగే పులివెందుల రూరల్ : నల్లపురెడ్డిపల్లె సుంకలమ్మపేటలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నివాళులర్పించారు.

వేంపల్లెలో..

వేంపల్లె : వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రఓబుళరెడ్డి ఆధ్వర్యంలో జెడ్పీటీసీ ఎం.రవికుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షులు మునీర్‌బాషా, రవిశంకర్‌గౌడ్, సర్పంచ్ శ్రీనివాసులు వైఎస్సార్‌సీపీ నాయకులు నాలుగు రోడ్ల కూడలి, బైపాస్ రోడ్డు, వైఎస్సార్ మెమోరియల్ పార్కులలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మునేష్, షాదీఖానా కమిటీ మాజీ చైర్మన్ షేక్షావలి, మాజీ సర్పంచ్ ఆర్ఎల్వీ ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీలు కుర్రాకుల వెంకటేష్, కటిక చంద్రశేఖర్, ఎం.హెచ్.హాబీవుల్లా, వైఎస్సార్‌సీపీ నాయకులు రవి, శ్రావణ్, కటిక నాగేంద్ర, బండల సుకూర్, ఆది నారాయణరెడ్డి, బికారి, ముత్యాల ఆంజనేయులు, రాజగోపాల్ రెడ్డి, సునీల్, బాలాజీ, సుధాకర్, శ్రీనివాసులరెడ్డి, మధు కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగాలలో..



లింగాలలో వృద్ధులకు దుస్తులను పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

లింగాల : వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాబురెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగపు నియోజకవర్గ కన్వీనర్ సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, ఎంపీపీ రమాదేవిల ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించారు. లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారంతోపాటు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు మల్లికార్జునరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, అంకిరెడ్డి, కృష్ణారెడ్డి, విశ్వరూప జనార్ధన్‌రెడ్డి, నిరంజన్ రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, ఎ.వి.శ్రీనివాసులరెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, రాజా పుల్లారెడ్డి, విద్యానందరెడ్డి, చెన్నకేశవరెడ్డి, అశోక్‌రెడ్డి, పాపన్న, కార్యకర్తలు పాల్గొన్నారు. వెలిదండ్ల, పెద్దకుడాల, మురారిచింతల, అంబకపల్లె గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు.

తొండూరులో..

తొండూరు : ఇనగలూరు బస్టాఫ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో తాలుకా ప్రధాన కార్యదర్శి దశరథరామిరెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, మాజీ డైరెక్టర్ శివశంకర్‌రెడ్డి, మండల పరిశీలకుడు రామమునిరెడ్డి, ఎంపీటీసీలు విజయ్‌శంకర్, కో ఆప్షన్ మెంబర్ ప్రకాష్‌రావు, సర్పంచ్‌లు రామసుబ్బారెడ్డి, గంగయ్య, గురుమోహన్‌రెడ్డి, చంద్రశేఖరరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, మండల నాయకులు జనార్ధన్‌రెడ్డి, రమేష్, వెంకట్రామిరెడ్డి, జిల్లా కమిటీ మెంబర్లు విష్ణువర్ధన్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, మండల జేఏసీ కన్వీనర్ రజినికాంత్‌రెడ్డి, రమణారెడ్డి, రామాంజులరెడ్డి, బాల ఎరికల్‌రెడ్డి, బంగారు మునెయ్య, ఫషి, మధు, గంగరాజు, గంగిరెడ్డి, శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : బుడ్డయ్యపాలెం సెంటర్, గురజాల రోడ్డు సెంటర్, వైఎస్సార్ మెమోరియల్ పార్కు, కుమ్మరాంపల్లె కాలనీలో ఉన్న విగ్రహాలకు పాలాభిషేకంతోపాటు నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. బలపనూరు, తదితర గ్రామాల్లో విగ్రహాలకు నివాళులర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో నిరుపేదలకు బియ్యం ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, సీబీ కిశోర్ రెడ్డి, అరవిందనాథరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, వెలుగోటి చంద్రశేఖరరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, కేశవరెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ నజీర్, ఎంపీటీసీలు జాఫర్, మనోహర్‌రెడ్డి, రాజబాబు, సర్పంచ్‌లు రామ్మోహన్, కంభం మహేశ్వర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, చల్లా మహేశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి, సిలార్ బాషా, కె.భాస్కర్‌రెడ్డి, ముక్కంటి శివకిశోర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డి, బాబురెడ్డి, రమణారెడ్డి, సోమేశ్వర్‌రెడ్డి, హైటెక్ రవి, రిషికేశవరెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, సుబ్బారెడ్డి, మధురెడ్డి, ప్రసాద్‌యాదవ్, నాగరాజు, చెన్నకేశవరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, మండల కన్వీనర్ నాగేళ్ల సత్యప్రభావతమ్మ, జెడ్పీటీసీ కె.వెంకట బయపురెడ్డిల ఆధ్వర్యంలో మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీజెడ్పీటీసీ మరకా శివకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్‌కుమార్, పంచాయతీరాజ్‌వింగ్ సెక్రటరీ రాఘవరెడ్డి, మహిళా కార్యదర్శి రమాదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు చల్లా వెంకటనారాయణ, శ్రీరామిరెడ్డి, గంగిరెడ్డి, చలపతి, రాధాకృష్ణయ్య, రామసుబ్బారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మండి మాపీరా, మదార్‌వలి, మున్నీర్, ఆంజనేయులు, వెంకటశివారెడ్డి, నాగభూషణం, గంగులయ్య, గంగాధర, జర్మియా, రాజన్న, శివశంకర్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాఘవరెడ్డి, రామచంద్రా రెడ్డి, వెంకటరామిరెడ్డి, విశ్వనాథరెడ్డి, రాజారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, నాగేంద్రారెడ్డి, శివారెడ్డి, మహేశ్వరరెడ్డి, నిరంజన్‌రెడ్డి, వేమనారాయణరెడ్డి, రాఘవ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. పెండ్లూరు, ఎద్దులయేనే గ్రామాల్లో నాగేళ్ల మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : కె.రాజుపల్లె, మారెళ్లమడక గ్రామాల్లో ఉన్న వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి అనంతరం కేక్‌లు కట్ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీబాలకృష్ణ, వైఎస్ఆర్‌సీపీ జిల్లా కార్యదర్శులు రామాంజులరెడ్డి, ఈశ్వరరెడ్డి, పంచాయతీరాజ్ కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, రైతు విభాగం కార్యవర్గ సభ్యుడు కృష్ణారెడ్డి, మండల యూత్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, సర్పంచ్‌లు శంకర్‌రెడ్డి, నరసింహులు, కిరణ్‌కుమార్ రెడ్డి, పురుషోత్తంనాయక్, గంగయ్య, శ్రీనివాసులు, ఎంపీటీసీలు మోహన్‌రెడ్డి, శ్రీనివాసులు, గంగిరెడ్డి, నేతలు రఘునాథరెడ్డి, బ్రంహానందరెడ్డి, కృష్ణారెడ్డి ప్రభాకరరెడ్డి, మధుసూధనరెడ్డి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, టౌన్ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధా కొండారెడ్డి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. సంబటూరులో స్టేట్ ఎక్స్ హార్టికల్చర్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఆదర్శ రైతు పెరుగు శ్రీనివాసులు దంపతులను సన్మానించారు. స్థానిక అనాధ బాలుర ఛాత్రాలయంలో పీవీ క్రిష్ణారెడ్డి అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రాజుపాళెం సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సాదిక్, లక్ష్మీ నారాయణరెడ్డి, మోనార్క్, గండి భాస్కర్, రమణారెడ్డి, శేఖర్, మర్రి సుబ్బన్న, చంటీ, సురేష్, కుమారెడ్డి, జెట్టి నగేష్, నారపురెడ్డి, బాబు, శివారెడ్డి, శివక్రిష్ణారెడ్డి, గఫార్ పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండల కన్వీనర్ రఘునాథరెడ్డి మూడు రోడ్ల కూడలిలోని మహానేత విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వీరపునాయునిపల్లె ఎంపీటీసీ రాఘవ యాదవ్, నాయకులు గెంకటరామిరెడ్డి, సాంబశివారెడ్డి, శ్రీనివాసుల్‌రెడ్డి, చంద్రఓబుల్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, వీరయ్యయాదవ్, పుల్లారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, ప్రతాప్ యాదవ్, బ్రహ్మానందరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నూరులో..

వల్లూరు (చెన్నూరు) : స్థానిక ట్రంకు రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి వైసీపీ మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులు అర్పించి కేక్ కట్ చేశారు. అలాగే స్థానిక కొత్త రోడ్డులోని కడప మాజీ మార్కెట్ యార్డ్ పేడబల్లి గణేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీలో సురేష్‌యాదవ్, ఉపమండల అధ్యక్షుడు ఖఖ(చిన్న), మెడికల్ రవీంద్రారెడ్డి, సొంటం నారాయణరెడ్డి, నిరంజన్ రెడ్డి, దుంప నాగిరెడ్డి, తుంగ చంద్ర, రామనపల్లె భాస్కర్‌రెడ్డి, చిన్నబాబు, బుడ్డాయిపల్లె గోపి మహేశ్వర్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, రామకృష్ణ, అన్వర్, అశ్రత్ పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : మండల కన్వీనర్ రమణారెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్యల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పక్షపాతి వైఎస్ఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి, వీరారెడ్డి, చావలి శివ, నాగిరెడ్డి, వెంకటశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి గజమాల వేశారు. ప్రభుత్వాసుపత్రి, క్యాంబెల్ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రేడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వరరెడ్డి, కెకె రమణారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జానీ, గిరిదర్‌రెడ్డి, వైస్ మున్సిపల్ చైర్మన్ సింగరయ్య, రమణారెడ్డి, పెద్దముడియం, మైలవరం మండలాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, ధన్నవాడ మహేశ్వరరెడ్డి అధికారప్రతినిధి మోహన్‌రెడ్డి, జగదీశ్వరరెడ్డి, ఉప్పలపాటి యోబు, రామాంజనేయుల యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి లక్షుమయ్య పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

జమ్మలమడుగు : ఎర్రగుంట్ల మండలంలోని ఆర్టీపీపీలో వైఎస్సార్ యూనియన్ నాయకుడు మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్మికులు, కార్మిక నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

మైలవరంలో..

మైలవరం : ధన్నవాడ గ్రామంలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు ధన్నవాడ మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించి అనంతరం కేక్‌ను కట్ చేశారు. పెద్దముడియం మండలంలోని చిన్నపసుపుల గ్రామంలో వ్యవసాయ కూలీలతో మండలాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జన్మదిన వేడుకలను నిర్వహించారు.

కొండాపురంలో..

కొండాపురం : పాత ఆర్టీసి బస్టాండ్ సమీపంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని తాళ్ల ప్రొద్దుటూరు పార్టీ కార్యాలయంలో జిల్లాప్రధాన కార్యదర్శి ఆర్ హరినారాయణరెడ్డి వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింత నవజ్యోత్‌రెడ్డి, వైఎస్ఎంపీపీలు చంద్రశేఖర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, కుమ్మెత నాగేశ్వర్‌రెడ్డి, తిమ్మాపురం శేఖర్, సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, ప్రవీణ్‌యాదవ్, కొండు వినోద్‌కుమార్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, నిర్మలనందారెడ్డి పాల్గొన్నారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి స్థానిక పార్టీ నాయకులు పాలాభిషేకం చేసి అనంతరం కేక్ కట్ చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, పార్టీ నాయకులు మధుసూధన్‌రెడ్డి, రామారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రమేష్, గోపాల్, పరమేశ్వరరెడ్డి, నాగమనాయుడు, కిరణ్, రమణ, ప్రతాప్, శ్రీనివాసులు, మునయ్య, సూర్యమునిరెడ్డి, శేఖర్‌రెడ్డి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : ఊటుకూరు రింగ్ రోడ్డు సర్కిల్లో మండలం కన్వీనర్ ప్రభాకరరెడ్డి, కమలాపురం వైఎస్ఆర్సీపీ ఆర్గనైజియింగ్ సెక్రెటరీ శ్రీనివాసులరెడ్డి, యూత్ ప్రెసిడెంట్ ఈశ్వరరెడ్డిలు రాజశేఖరరెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. గుర్తుచేశారు. అనంతరం కేక్‌ను కట్‌చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సుధాకరరెడ్డి, కార్పొరేటర్ చంద్రహాస రెడ్డి, కళాయాదవ్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు సదానంద, కువైట్ బాషా, నారాయణ రెడ్డి, సురేంద్ర, సుబ్బరాయుడు, మునెయ్య, వైఎస్సార్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



వేంపల్లెలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



తొండూరు : ఇనగలూరు బస్టాఫ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సింహాద్రిపురంలో నిరుపేదలకు బియ్యం ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వేములలో కేక్ కట్ చేస్తున్న మండల కన్వీనర్, ఇన్‌చార్జి, జెడ్పీటీసీ



చక్రాయపేట : కేక్ కట్ చేస్తున్న వైఎస్ఆర్‌సీపీ నేతలు



కమలాపురంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉత్తమారెడ్డి, తదితరులు



వీరపునాయునిపల్లెలో కేక్ కట్ చేస్తున్న మండల కన్వీనర్ రఘునాథరెడ్డి



చెన్నూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పెండ్లిమర్రిలో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆర్టీపీపీలో వైఎస్సార్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న కార్మిక నాయకులు



కొండాపురంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కార్యకర్తలు



ముద్దనూరులో వైఎస్సార్ జన్మదినవేడుకల్లో పార్టీ నాయకులు

భవన నిర్మాణానికి కృషి చేస్తా



మాజీ సీఎం వైఎస్ జగన్‌కు నూతన భవన సముదాయం గురించి వివరిస్తున్న రాజు

పులివెందుల : పట్టణంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో చేపట్టిన నూతన భవన సముదాయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను పురస్కరించుకుని పులివెందులకు విచ్చేసిన మాజీ సీఎం జగన్‌ను స్థానిక బాకరాపురం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో స్నేహిత అమత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజు నిర్మాణ దశలో ఉన్న భవన నిర్మాణం పరిస్థితులను వైఎస్ జగన్‌కు వివరించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన వైఎస్ జగన్ భవన నిర్మాణం పూర్తయ్యేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

పంటల బీమాకు దరఖాస్తులు చేసుకోండి

లింగాల : 2025 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంటల బీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రమేష్ రైతులకు తెలిపారు. ఈ ఖరీఫ్ కాలానికి ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం పొందేందుకు రైతులు ప్రీమియం చెల్లించుకోవాలని ఆయన తెలిపారు. రైతులు మూడు రకాలుగా బీమా ప్రీమియం చెల్లించవచ్చునన్నారు. బ్యాంకులలో రైతులు రుణం రెన్యువల్ ద్వారా బీమా చేసుకోవచ్చునని, కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా కానీ, రైతులు స్వయంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పోర్టల్‌లో నమోదు చేసుకోవచ్చునన్నారు. రైతులు ప్రీమియం చెల్లించేందుకు వెళ్లేటప్పుడు 1బి, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్, మొబైల్ నెంబర్, కౌలు రైతు అయితే సీసీఆర్‌సీ కార్డు, పంట ధృవీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకెళ్లాలన్నారు. బ్యాంకులలో వివిధ రకాల పంటలకు రుణాలు పొందిన రైతులకు నేరుగా వారి ఖాతా ద్వారా పంట ప్రీమియం చెల్లించడం జరుగుతుందని ఏపీజీబీ బ్యాంకు మేనేజర్ జ్ఞానమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంటలకు ప్రీమియం చెల్లించవద్దని బ్యాంకు వద్దకు వచ్చి వారు వినతిపత్రం అందిస్తేనే చెల్లించమన్నారు. ఒకవేళ రైతులు బ్యాంకు వద్దకు వెళ్లి దరఖాస్తు ఇవ్వకపోతే ప్రీమియం చెల్లిస్తామని, తిరిగి పంట రుణాలు రెన్యువల్ చేసే సమయంలో బ్యాంకు పంటల బీమాకు చెల్లించిన ప్రీమియంతో పాటు బ్యాంకు వడ్డీని కూడా రైతులు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

వేసిన పంటలకు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించవచ్చు

చింతకొమ్మదిన్నె : మండలంలోని ఓబులంపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమన్ని మండల ఏఓ ఈశ్వరరెడ్డి అధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సంవత్సరానికి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన(పంటల బీమా) వాతావరణ ఆధారిత బీమాలో ప్రత్తి–2000, వేరుశనగ 560, బత్తాయి 2750, అరటి 3025 జూలై 15 తేదీ వరకు మరియు దిగుబడి ఆధారిత బీమా కింద వరి 84, కంది–36, జొన్న 38, మినుము 38, పసుపు 180, ఉల్లి–90 రూపాయలు ఎకరానికి జూలై 31 వరకు మరియు వరికి మాత్రమే ఆగస్టు 15 తేదీ వరకు అవకాశం కల్పించడం జరిగిందని రైతులు మూడు రకాలుగా ప్రీమియం చెల్లించవచ్చునని తెలిపారు.

ఘనంగా పీర్ల ఉత్సవం



పులివెందులో గ్రామోత్సవంలో మస్తాను పీరు ఉత్సవం



వేములలో మస్తాన్‌స్వామి పీరును ఊరేగిస్తున్న గ్రామస్తులు

పులివెందుల టౌన్ : పట్టణంలో మస్తాన్‌స్వామి పీరు ఉత్సవం అంకాలమ్మ గుడి ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. పీర్లను అగ్ని గుండ ప్రవేశం చేసి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ పీర్ల ఉత్సవం జెండామాను వీధి నుంచి గాడిచర్ల వీధి, అమ్మవారిశాల, మెయిన్ బజార్, పూలంగళ్ల సర్కిల్ మీదుగా పీర్ల ఉత్సవం జరిగింది.

వేములలో..

వేముల : వేములలోని పీర్ల చావిడిలో సోమవారం మస్తాన్ పీరును నిలబెట్టారు. మంగళవారం మస్తాన్ స్వామి పీరును గ్రామ వీధులలో ఘనంగా ఊరేగించారు. అగ్ని గుండ ప్రవేశం చేయించారు. భక్తులు చక్కెర చదివింపులు ఇచ్చారు. ఊరేగింపులో వివిధ రకాల వేషాలతో కళాకారులు ఆకట్టుకున్నారు.

లింగాలలో..

లింగాల : మండల కేంద్రంలో మంగళవారం పెద్ద పీర్ల ఉత్సవాలు ముగిశాయి. అనంతరం పీర్లను గ్రామ సమీపంలోని చెరువు కట్ట వద్దకు తీసుకెళ్లి వాటి అలంకరణను తొలగించారు. అనంతరం చిన్న పీర్ల ఉత్సవాలకు ఏర్పాట్లను నిర్వహిస్తున్నారు.

అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు

చక్రాయపేట : గండి వీరాంజనేయస్వామిని మంగళవారం వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పోచమరెడ్డి రవీంద్రనాథరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను ఆయనకు అందజేశారు. అయనతో పాటు కడప మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి పాల్గొన్నారు.

డ్రామా అర్టిస్ట్ నారాయణరెడ్డి మృతి



నారాయణరెడ్డి (ఫైల్)

లింగాల : లింగాలకు చెందిన అర్టిస్ట్ నారాయణరెడ్డి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. నారాయణరెడ్డి నాటక ప్రదర్శనలలో భీముడు, దుర్యోధనుడు, శ్రీకృష్ణుడు, వంటి అనేక పాత్రలలో నటించి ఆయన పేరు ప్రఖ్యాతలు గడించారు. కలియుగ భీమునిగా నారాయణరెడ్డి పేరు గాంచారు. ఆయన మృతదేహానికి బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.